# మాయ

"రామా నీ దయ" అని చేతులు జోడించి మనసారా నమస్కరించాడు శ్రీనివాసాచారి.

"మన మేం చేసినా క్షమిస్తూ పోవడమే రాముడి వంతా?" అన్నాడు పూజారి నవ్వుతూ.

"అలా కాదు పూజారిగారూ! మనస్సు బాధతో విలవిల్లాడినప్పుడు ఆ మహానుభావుణ్ణి మదిలో నింపుకొని 'రామా నీ దయ' అనుకుంటే, మీద వున్న మోయలేని బరువు దింపుకున్నట్టుగా అనిపిస్తుంది" అని గుడిమెట్లు దిగాడు.

శ్రీనివాసాచారిగారిది ఇనుగుర్తి.

తాతల కాలం నుంచి పురాణం చెప్పడం వృత్తి. శ్రీనివాసాచారిగారి తాతగారు రామాయణాన్ని పురాణంగా చెపుతుంటే విన్న తహశీలుగారు పులకితుడై నలభై ఎకరాల చెలకను వ్రాసిచ్చారు.

## చాగా శివకోటి

చెలక నేం చేయాలో తెలీని తాతగారు దాన్ని 'ఎల్లమంద' అనే ఆ గ్రామ కాపురస్తుడికి అప్పజెప్పి సాలీనా ఇంత భరణం ఇవ్వమన్నాడు.

ఎల్లమంద మంచి రైతు. పశువులూ, జవాలూ దొడ్డి నిండా నిండుగా వుంటాయి. ఆరు రకాల వ్యవసాయం వుంది. ఒక తరం వరకూ ఆయన సాలుకింత చొప్పున ఇస్తూ పోయాడు.

తరాలు మారినయి.

అంతరాలు లేని కాలం పోయింది.

అన్నదమ్ములులా ఆత్మీయంగా వుండే పల్లీయులు వేరు ధోరణికి మొగ్గసాగారు.

ఇంతలో కౌలుదారీ చట్టం వచ్చింది.

దాని పుణ్యమా అని సాలీనా వచ్చే భత్యం ఆగిపోయింది.

ఉగాదినాడు యల్లమంద మనవణ్ణి ఇంటికి పిలిచి రావల్సిన సాలు భత్యం గురించి అడిగాడు శ్రీనివాసాచారి.

[illegible] పట్టా అయింది. తమరికి ఇక కౌలు [illegible] లేదు. శిస్తు కూడా మేము మా పేరుతోనే కట్టేసాం" అన్నాడు ఎల్లమంద మనవడు.

గుండె ఆగినంత పనయింది శ్రీనివాసాచారికి.

ఏం చేయాలన్నా తోచలేదు. కాలూ చేయా ఆడమా లేదు. "బాబూ! మరి మమ్మల్నేం చేయమంటావు?" అని అతణ్నే అడిగాడు.

నవ్వి వెళ్ళిపోయాడు ఎల్లమంద మనవడు.

ఇంట్లో కెళ్ళి భార్య సరస్వతికి చెప్పాడు. పిల్లలకు కాఫీ కలుపుతున్న సరస్వతి అవాక్కయింది. ఇక బ్రతుకుతెరువు ఎలా? అనే ప్రశ్న ఇద్దరిలోనూ మొలిచింది.

ఆ వేళ భోంచేద్దామన్నా మనస్కరించలేదు. దిగులుతో బెంబేలు పడిపోయారు. అలాంటి స్థితిలో శ్రీనివాసాచారి బావమ్మరిది రామాచారి వచ్చేశాడు.

దేరి వెళ్ళాడు రామాచారి.

దిబ్బచేరేసరికి భోజనం వేళ దాటిపోయింది. పొద్దేమో దాదాపు పడమటకు వాలింది. పట్టు వదలని విక్రమార్కుడిలా మురళీధరరావుగారిల్లు - దిబ్బ నడిబొడ్డునున్న మండువా లోగిలి- అని తెల్సుకొని లోనకు ప్రవేశించాడు. మెట్లెక్కి వరండాపైన నిల్చుని అడిగాడు 'పట్వారీగా రున్నారా?' అన్ని.

'భోంచేస్తున్నారు. వస్తారు కూర్చోండి' అని లోపల నుంచి ఒక గావుకేక వినిపించింది. ఎక్కడ కూర్చోవాలా? అని చుట్టూరా చూశాడు పాపం. ఏమీ- అంటే, బల్లకానీ, మంచం కానీ, కుర్చీ కానీ, చివరికి చాపచింకి కూడా అక్కడ కనిపించలేదు. దూరంగా మూరు క్రింద మాత్రం పాదుగాటి పడవ ఎదురొచ్చిన అదృష్టంలా భావించి- కూర్చోపెట్టి- పరామర్శ చేసిం తరువాత సలహా అడిగారు భార్యాభర్తలు.

"ఇక్కడ అసలు పట్వారీగారెవరు?" అడిగాడు రామాచారి.

"చెలక ఇలాగయి భుక్తి పోయిందని మే మేడుస్తుంటే పట్వారీ ఎందుకురా?" అని విసుక్కున్నాడు శ్రీనివాసాచారి.

"మీ పోయిన చెలకకు, పట్వారీకి కనెక్షను వుంది. కనుక చెప్పు" అన్నాడు తిరిగి. శ్రీమాన్ మురళీధరరావుగారని- దిబ్బ గ్రామంలో వుంటాడు. అదే ఆయన స్వగ్రామం.

"దిబ్బా!" అన్నాడు ఆశ్చర్యంగా రామాచారి.

"అవును. దిబ్బే! దాని సివారే ఈ ఇనుగుర్తి".

"ఎంత దూరం?"

"దగ్గరే. మన మాలపల్లి వుందా? దాన్ని దాటితే కనిపిస్తుంటుంది".

"మీ దగ్గర చెలక సర్వే నెంబరు, పుస్తకం వున్నాయా?"

తాతలనాటి నుంచీ వున్నటువంటి కాగితాలన్నిటినీ రామాచారి చేతుల్లో పెట్టాడు శ్రీనివాసాచారి.

వాటిని ఒకసారి చూసుకొని అవసరమైన వాటిని చేతపుచ్చుకొని హుటాహుటిన బయలు

బల్లొకటి శిథిలావస్థలో వుండి కనిపించింది. దానెదురుగా ముక్కాళ్ళ పీట వుంది. మెల్లిగా వెళ్ళిన రామాచారి ఆ బల్లపై బాసీపెట్టేసుకుని కూలబడ్డాడు. అరగంటపైన గడచిం తరువాత మురళీధరరావుగారు రాజసంగా బయుట కొచ్చారు.

వినయంగా లేచి నమస్కరించాడు రామాచారి.

"ఏమిటి విశేషం?" అన్నాడు ముక్కాలిపీట మీద పాటంగా కూర్చుంటూ.

బావగారైనటువంటి శ్రీనివాసాచారిగారి చెలకను గురించి తెచ్చిన కాగితాల్నిచ్చి వివరాలు చెప్పాడు.

అంతా విని- కాగితాలు చూసి- "అవును. కౌలుదారీ చట్టం క్రింద చానాకాలం నుంచి వాళ్ళు కౌలు చేస్తున్నారు గనుక ఇచ్చారు" అన్నాడు తాపీగా పీటీవక్క నమిలి.

'చావు కబురు ఎంత చల్లగా చెప్పాడు వెధవ' అనుకొని "అయ్యా! వున్న ఒకానొక్క ఆధారం మా వాళ్ళకు అదే. తమరు కొంచెం కనికరించాలి. ఖర్చు అవుతుంది. నాకు తెలుసు. అయినంత ఇచ్చుకుంటాం. లేదా ఆ చెలకలోనే తమరు కొంత తీసుకుందురుగాని, ఇది గనక చేస్తే- మీకుగాను మీరు- ఆ కుటుంబానికి ఆకలి బాధ తీర్చినవాళ్ళవుతారు" అని కాళ్ళావేళ్ళా పడి ప్రాధేయపడ్డాడు రామాచారి.

అంతా విని చాలా ఆలోచించాడు మురళీ ధరరావు.

భరణాల మీదా- మాన్యాల మీదా ఈ చట్టం ఎంతవరకు- వర్తిస్తుందో తెలుసుకున్నాడు. ప్రదేశాన్ని సర్వే నెంబరు ప్రకారం ఎక్కడుందో గమనించాడు. "రామాచారిగారూ, మీరు ఎల్లుండి కలవండి" అని పంపాడు.

మూడోనాడు రామాచారి పట్వారీగార్ని ఒంటరిగా కలిశాడు. అదీ అక్క చేతి బంగారు గాజుల్ని అమ్ముకుని మరీ కలిశాడు.

మూడు మాసాలు గడచినయి.

శ్రీనివాసాచారి చెలకపై అధికారం శ్రీనివాసాచారికే దక్కింది.

అయితే-అ ందులో పదెకరాల ముక్క మురళీధరరావుగారి సెకండ్ ఫ్యామిలీ అయిన కనకం పేరకెళ్ళింది.

వచ్చిన చెలకను వుంచుకొని పేచీలు పడడం ఇష్టం లేక బేరం పెట్టారు ఆచారిగారు. దాన్ని కూడా మురళీధరరావుగారే ముందుకొచ్చి కొనేసారు.

రిజిస్టర్ చేయించుకొని పూర్తి పైకం ఒకే సారి ఇచ్చేశాడు కూడా.

అయితే—

ఈ చెలక పట్వారీగారి చెలక కావడమే ఆలస్యం- హరిజనులు ఇళ్ళు కావాలని, పట్టాలిప్పించవల్సిందని కలెక్టరుగార్ని కలసి చెప్పుకున్నారు.

కలెక్టరుగారూ, సోషియల్ వెల్ఫేరు వారూ వప్పుకున్నారు.

అయిదు వందల రూపాయిలు ఎకరానికి రేటు శ్రీనివాసాచారిగార్కి వస్తే- ఎకరాకు అయిదు వేల రూపాయిలు ప్రభుత్వం ఇచ్చింది. చివరకు ఇళ్ళు కట్టించే బాధ్యత కూడా పట్వారీ పైన వుంచి విచారణకు సిద్ధమయ్యారు. మొదట ఈ బాధ్యత తలపై పెట్టుకొనడానికి వెనకాడాడు మురళీధరరావు. చివరకు వాళ్ళ మనుషుల కోసమై ఎంత కష్టాన్ని భరించడానికైనా సిద్ధపడ్డాడు. ఆ బాధ్యత మోయక తప్పలేదు. పాపం. ఎంత అర్థం చేసుకున్నా ఈ శ్రీనివాసాచారిగార్కి ఈ జరిగిందాంట్లోని తిరకాసేమిటో అర్థం కాలేదు.

మనసంతా భారమైంది.

ఏదో అన్యాయం మాత్రం జరిగిందని లీలగా అర్థమైంది.

అందుకేనేమో 'రామా నీ దయ' అనుకున్నాడు మనసా వాచా.

●

